Wed 18-Mar-09 Home |ePaper |ePaper-Help|About Us | Font-Help | Archives |Shopping

ఆంధ్రజ్యోతి

ఉత్తర అమెరికా

# తెలుగు సంఘం ప్రారంభం

సోమాజిగూడ, మార్చి 17 (ఆన్‌లైన్) : విదేశాల్లో తెలుగువారు సంఘాలు పెట్టడం అభినందనీయమని గవర్నర్ ఎన్డీ తివారి అన్నారు. మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ నారాయణ దత్త తివారీ ఉత్తర అమెరికా తెలుగు సంఘం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం అధికారికంగా నార్త్ అమెరికా తెలుగు సొసైటీ డాట్ ఆర్గ్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ తెలుగు వారు దేశం కాని దేశాన్ని వదిలినప్పటికీ అక్కడ అందరూ కలిసి కట్టుగా ఉండడం సంతోషకరమన్నారు. సునీల్ రావి మాట్లాడుతూ ఉత్తర అమెరికాలో స్థిరపడిన వారి కష్టాలు తీర్చడం కోసం తమ సంస్థ పని చేస్తుందని చెప్పారు. జూలై 2 నుంచి ఫ్లోరిడాలో ఉత్తర అమెరికా తెలుగు మహాసభలు నిర్వహిస్తామన్నారు. సభకు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. కార్యక్రమంలో గజల్ శ్రీనివాస్, గోపి ఆచంట, రాజ్ కిషోర్‌లతో పాటు పలువురు ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు.




సంఘం బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న గవర్నర్ ఎన్డీ తివారీ